తను రాసిన కథకి ముగింపుకోసం వెతుకుతున్న అతనికి తెలిసిందేమిటి?

# ఇండియన్ మెంటాలిటీ

## గోపాలుని రఘుపతిరావు కథ

శ్రీరావ్‌ పొద్దుట్నుంచీ ఆలోచిస్తున్నాడు తను వ్రాయదల్చుకున్న కథ ప్లాట్ గురించి. ఏ విషయం గురించి వ్రాస్తే పాఠకులకు ఇంటరెస్టింగ్‌గా వుంటుంది? చిత్రమేంటోగానీ తను వ్రాసిన ప్రతీ కథా పదిరోజుల్లో తిరిగొస్తుంది పత్రికాఫీసునుంచి. తను వ్రాయాలనుకున్న కథావస్తువు ఎవరితోనైనా చర్చించి, లోతుపాతులు విశ్లేషించి, ముగింపు కూడా ఆలోచిస్తే బావుంటుంది. కానీ సూచించడానికి తనకలాంటివాళ్ళెవరూ దొరకడంలేదు.

'హేస్ట్!' అన్న కేకతో ఈ లోకంలోకి వచ్చాడతను. మాధురి వాళ్ళదగ్గర్నుంచి ఇన్విటేషను. మాధురి తన చెల్లెలు. భర్తవ్యాపారంలో బాగా సంపాదించాడు. 'సైనిక్‌పురి'లో ఓ ఫ్లాటు కొనుక్కున్నారు. నాలుగు లక్షలట!

గృహప్రవేశం నాలుగో తారీఖున. భార్యను పిలిచి శుభలేఖ అందించాడు.

ఫంక్షన్స్‌లో చాలామందిలా తను అందరితో కల్సిపోలేదు. కొందర్ని చూస్తే నవ్వొస్తుంది. షామియానాలు వేయించడం దగ్గర్నుంచి వడ్డనదాకా తమ ఉనికి చూపెడతారు. షామియానాక్రింద కూర్చున్న యాభై యేళ్ళ వ్యక్తి అతన్నాకర్షించాడు. ఆయన ఏదో నవల చదువుతూ కనిపించాడు. ఎవరో అందించిన కాఫీగ్లాసు చేత్తో పట్టుకొని సిప్ చేస్తూ ఆయన పక్కకు చేరాడు. అందరితో కలిసిపోలేని



బంపాసులైతే వుంచినాని అంటాడు ముభావంగా వుండిపోడు. అలనే పలకరించావా యన్ని. ఆయన లెక్చరరుట. బాపగారికి మిత్రుడట వాళ్ళబ్బాయి. అతనికి వీలుశాకపోతే ఆయన అపెంపయ్యేట్టు!

ఆయనకు సాహిత్యాభిరుచి వుందని తెలిశాక ఎడారిలో ఎండవేళప్పుడు ఐస్‌వాటర్ దొరికినంత ఆనందపడ్డాడు. ఆయ

న కథలు వ్రాస్తాడట. కానీ పత్రికలకు పంపట్ట. (మరి వ్రాయడమెందుకో అర్థం కాలేదు!)

నేనడిగిన దానికి సమాధానంగా, "కథావస్తువుదేముందోయ్ ! పనిమనిషి ఆలస్యంగా వచ్చిన ఇన్సిడెంట్ లగాయతు రైల్వే బుకింగ్‌లో టిక్కెట్ తీసుకోవడం దాకా ప్రతిదీ కథా వస్తువే!"

అదేదో ఒకటి చెప్పి దానికి ముగింపు కూడా సూచించమన్నాడు సిగ్గువిడిచి. ఆయనెలాగూ పత్రికలకు పంపే అలవాటు లేనివాడుగదా!

"అవునూ ఈ విషయం గురించెందుకు వ్రాయకూడదోయ్? ఇండియన్స్ అనవసరవిషయాలు క్రొత్తవారితో సైతం ఏకరువు పెడతారు. కొందరయితే తమ వ్యక్తిగత విషయాలుకూడా చెప్పేస్తుంటారు. తత్‌పరిణామాలేమీ ఆలోచించకుండా!" అన్నాడు. ఈ విషయాన్ని జోసెఫ్ ఎడిసన్ తన రచనల్లో సెలవిచ్చాడట. ఎ.జి.గార్డెనర్‌గారు, బర్ట్రండ్ రస్సెల్ దొరవార్లుకూడా ఈ రకమైన 'ఇండియన్ మెంటాలిటీ' గురించి కామెంట్ చేశారట.

'థాంక్స్' చెప్పి ఇవతలికి వచ్చేశాడు చెల్లెలు పిలవడంతో. తెల్లారితే తిరుగుప్రయాణం. కోణార్క ఎక్స్‌ప్రెస్ కాచ్ చేశారు. భార్యామణి, సుపుత్రునితో సహా అందరికీ సీట్లు సంపాదించుకునేసరికి తలప్రాణం తోకకు వచ్చింది. అన్‌రిజర్వ్డ్ బోగీ! స్టేషన్లో కొన్న తెలుగు దినపత్రికలోకి దృష్టి సారించాడు. మనసుకు పట్టడంలేదు. పేపరు అవతలి వ్యక్తి అడిగి తీసుకున్నాడు. ఎదుటి సీట్లో వారు అతన్నాకర్షించారు. ఓ నడివయసు స్త్రీ. భారీ విగ్రహం. పచ్చని మేనిఛాయలో నిండుగా వుంది. ముడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ముఖంలో. పెద్ద కుంకుమ బొట్టుతో హుందాగా వుంది. ఆమె ప్రక్కన ఓ నవయౌవనవతి అయిన యువతి. బహుశా ఆమె మనవరాలేమో? ఆ స్త్రీ అరుణని పలకరించింది.

"ఎక్కడిదాకామ్మా?"

"ఖమ్మం!" ముభావంగా జవాబిచ్చింది శ్రీమతి.

శ్రీరావ్ ఆ స్త్రీ ముఖంలోకొకసారి చూసి, తర్వాత ఆ యువతి మీద చూపునిలిపాడు. ఎంతో అందంగా వుంది. లంగా వోణీతో, రెండు జడలతో నూరు పైసలా తెలుగింటి కన్నెలా ముచ్చటగా వుంది.

"మేం బొంబాయినుంచి వస్తున్నామమ్మా! అక్కడ మా అబ్బాయి రైల్వేలో పనిచేస్తున్నాడు. దొంగ వెధవలు రైల్లో మహా నాటకమాడారమ్మా! నమ్మి మోసపోయాను తల్లీ!" ఆమె తన శ్రీమతితో చెప్పసాగింది.

అరుణ మొదట బింకం చూపినా ఆ ముసలావిడ వాక్ప్రవాహంతో కొట్టుకుపోయింది.

"వమ్మి మోసపోయారా? అసలేం జరిగిందండీ?" ఉత్సుకత రేకెత్తగా అడిగింది.

"అవునమ్మా! బొంబాయి దాటినాక అదేదో స్టేషన్లో, 'వాడి' అనుకుంటాను, రైలెక్కారమ్మా! మన తెలుగువాళ్లే కదావి ఆవందపడ్డాము. తర్వాత తెల్సింది వాళ్ల నిర్వాకం!" ఆమె ముఖంలో కోపం వ్యక్తమయింది.

"ఇప్పుడవన్నీ ఎందుకు బామ్మా?!" గారాబంతో కూడిన కోపంతో చూసిందా యువతి.

ఫంక్షన్‌లో పెద్దాయన సూచించిన 'ఇండియన్ మెంటాలిటీ' గుర్తుకు వచ్చి ఆసక్తిగా వారి సంభాషణ వినసాగాడు.

తన భార్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ స్త్రీ నోరువిప్పింది.


"వాళ్లది కోవసీమట! నాతో మాటా మాటా కలిపారు. వాళ్లను ఆత్మీయులుగా భావించి నా సంగతులు యావత్తూ వాళ్లతో ముచ్చటించానమ్మా! చివరకు అంతా దోచేశారమ్మా!" విలవిల్లాడిపోయిందామె.

శ్రీరామ్‌లో ఉత్సాహం పెరిగింది. చెవులు అప్పగించి వాళ్ల సంభాషణ వినసాగాడు. నిశితంగా ఆలోచించసాగాడు. ఆ రకమైన 'భారతీయ మనస్తత్వం' వుండడమనేది నిజమేనా?!

అంతలో అరుణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా "రెండు వందలు మాత్రం మిగిల్చారమ్మా! బంగారమంతా దోచేశారు, మంగళసూత్రం తప్ప!" వాపోయిందామె.

శ్రీరామ్ పరిశీలనకు భంగం కలిగిస్తూ ఏవో తినుబండారాలమ్మేవాడు తమ సీటుగుండా పోతూ అరుస్తున్నాడు.

"భారతీయులంతా తమ గుట్టు రట్టు చేసుకుంటారా?!" అతని ప్రశ్నకు



దొరకని జవాబు.

తన భార్య అనవసర ప్రసంగాలేమీ చేయడంలేదే? ఆ యువతి సరేసరి! ఎంతో ముభావంగా కూర్చునుంది. మరి 'గార్డెనర్' దొరవారు, 'రస్సెల్'గారు ఊరకే చెప్పివుంటారా?

ట్రెయిన్ వరంగల్ స్టేషన్ దాటింది. ఇంకో రెండు గంటల్లో ఖమ్మం చేరవచ్చు. తనకు కథావస్తువైతే దొరికిందిగాని ముగింపు ఎలా వుండాలో బోధపడలేదు. కంపార్ట్‌మెంట్ అంతా కలియజూశాడు. స్టైల్‌గా సిగరెట్ తాగుతున్న యువకుడు, బ్యాగేజీతో, మాసిన బట్టలతో కూర్చున్న ముప్పై ఐదేళ్ల వ్యక్తి, పసికందు ముఖాన్ని పాలిండ్లకంటించి పైటలో వక్షస్థలాన్ని కప్పుకుని పాలిస్తున్న ఓ అందమైన పాతికేళ్ల చదువుకున్న స్త్రీ, వగైరా ప్రయాణం చేస్తున్నారు. ముఖపరిచయాలయ్యాక ఒకరితో ఒకరు పిచ్చాపాటి మాట్లాడుకుంటున్న ఆడామగా కొందరు.

ఈ ముసలావిడ ఇంకా తన గురించి, తనవాళ్లగురించి, ఆస్తిపాస్తులగురించి అరుణతో అడిగినవి, అడగనివి ఏకరవు పెడుతోంది. రైలు ఖమ్మం చేరడానికింకా అరగంట వ్యవధి వుంది.

అంతలో ఆ యువతి నోరు విప్పింది. వాళ్ల బామ్మను కోప్పడింది. ఎందుకలా వాగుతావంది. కొత్తవారితో ఏ పరిచయాలూ లేకుండా వాగడం తెలివితక్కువతనమంది. వివరాలు అడుగుతున్న అరుణవేపు తీక్షణంగా చూసింది. తెలియనివారికి పూర్తి వివరాలందించి సమస్తమూ కోల్పోయావని బామ్మను నిందించింది. శ్రీరావ్ మనస్సులో తళుక్కున కథకు ముగింపు గోచరించింది.

సహృదయతతో భారతీయులు, ముఖ్యంగా తెలుగువారూ మాటా మాటా కలుపుతారు. అంతటితో ఆగితే వచ్చే ముప్పేమీ లేదు. కానీ తమ పుట్టుపూర్వోత్తరాలతో సహా అన్ని వివరాలూ మాట్లాడేస్తారు. ముఖ్యంగా చదువుకోనివారు. కొత్తచోటికి ప్రయాణం చేస్తూ, న్యూనతాభావంతో ఏవో భయాలు ఊహించుకుని స్నేహం కలపాలని ప్రయత్నిస్తూ అన్నీ చెప్పేస్తారు. బామ్మగారి విషయంలోనూ ఇదేజరిగింది. నిరక్షరాస్యుల విషయంలోనే ఇలాజరుగుతుంది. మనస్సు పురకలువేయగా ముగింపుఊహించుకునేంతలో రైలు ప్లాట్‌ఫారంపై ఆగింది.

ఇంతలో అరుణ తటాలున శ్రీరావ్ విజిటింగ్ కార్డు అందించి, "బామ్మగారూ, ఖమ్మం ఎప్పుడైనా వస్తే తప్పకుండా మా ఇంటికి రండి!" అని ఆహ్వానిస్తూ రైలుదిగింది.

శ్రీరావ్‌కు తల తిరిగినంత పనయింది. బాగా చదువుకున్న అరుణలాంటి యువతి తనతో కేవలం కొన్ని గంటలు ప్రయాణం చేసిన అపరిచిత వ్యక్తి అయిన బామ్మగారికి 'విజిటింగ్' కార్డు ఇచ్చి తన పూర్తి వివరాలకు తెరతీసింది. తమ

ఇంటికి తప్పక రావాలని ఆహ్వానించింది.

"ఇంతకీ బామ్మగారు చెప్పిందంతా నిజమేనని గారంటీ యేమిటి నాటకమెందుకు కాకూడదు!"

"సో, 'ఇండియన్ మెంటాలిటీ'అంటే ఇదేనేమో! టూ పోషియబిలిటీ!"

తన కథకు ముగింపు మార్చాలనుకుంటూ పుట్ బ్రిడ్జివైపు నడిచాడు వర్ధమాన రచయిత శ్రీరామ్.

◇ ◆ ◇




డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)